# కలసిన మనసులు!

# అతకని బ్రతుకులు!!



రచన: శ్రీ అడారి వెంకటరమణ (దీపశిఖ)

ఊరవతల బద్ధకంగా ఒళ్ళు విరుచుకొని కళ్ళు తెరిచాడు సూర్యుడు. 'కృష్ణా! చూచావా మనం యిలా మాట్లాడుకోవడం ఆ సూర్యునికూడా యిష్టం లేదల్లే ఉంది. లేకపోతే ఇప్పటిదాకా మబ్బుగా ఉండి మనం కలుసుకునే సరికే ప్రచండ రూపం దాల్చాలా?'

'లేదు రాధా! నువ్వు తప్పుగా అర్థం చేసుకున్నావు. మన జీవితాలు ఇప్పటిదాకా ఇంట్లో పెద్దల మాటున సంఘం, లోకం, చట్టం చాటున చీకటిగా మ్రగ్గాయి. యిక ముందయినా నా వెలుగునే ఆదర్శంగా చేసుకొని చొరవగా ముందుకు ఆనందాల వెలుగులోని-ఆప్యాయతల వెల్లువలోనికి చొరబడి మీ జీవితాన్ని పునీతం చేసుకోమని ఆ సూర్య భగవానుడు మనల్ని దీవిస్తున్నాడు తప్ప మనం తప్పుగా నడుస్తున్నామని ఈ లోకంలా చెప్పి పోడవునూలేదు, తన కిరణాలతో తరమనూ లేదు' ఆ సూర్యుడయినా అంతటి తీక్షణ కిరణాలతో మనల్ని వేరుచేసే ప్రయత్నించేస్తేమటుకు నేను చేతులు కట్టుకు కూర్చుంటా ననుకున్నావా? పద ఆ ప్రకృతిమాత మల్లె పందిరి క్రిందకు అంటూ రాధ నడుంచుట్టూ చేతులు వేసి నడిపించుకు తీసుకువెళ్ళాడు. రాలిన మల్లెల పై ఒదిగి కూర్చుంది రాధ.

ఆ మల్లె పందిరి రాటను ఆధారం చేసుకొని నిలుచున్నాడు కృష్ణ.

---

చూడు! మన రహస్య గోడౌనులో వున్న బియ్యం బస్తా అన్నీ తెప్పించి కార్డుపై 'క్యూ'లో వున్నవారందరికి యిచ్చివెయ్యి' అంటూ పశ్చాత్తాపంతో కళ్ళు తుడుచుకున్నాడు ధర్మరాజు.

'చెరుకు తియ్యగా వుందని మొదలు వరకు రోజూ అదే పనిగా తింటుంటే ప్రమాదం కదండీ' అంటూ తిరుగుతున్న ఫేను ఆపుచేసి 'క్యూ' లో వున్నవారికి బియ్యం యివ్వడం ప్రారంభించాడు గురునాథం.

రాధ తలొంచుకొని మల్లెను తీసుకొని పరిశీలనగా చూస్తోంది.

'టప్' 'టప్' మరి రెండు కన్నీటి చుక్కలు రాధ బుగ్గల పైనుండి జారి ఒళ్ళోపడ్డాయి.

రాధా! ఏడుస్తున్నావా? నీకేనయం ఆ భగవంతుడు కన్నీళ్ళయినా యిచ్చాడు బాధ దిగమ్రింగుకోమని మరి నాకో...ఏడ్వడానికి కన్నీళ్ళ చెరువు ఎప్పుడో ఎండి పోయి బీటలు వేసింది. దానిలోని కలువల ఆశలుకూడ చిగురించడానికి నీటి చెమ్మయినాలేదు. రాధా! నీ కన్నీళ్ళలో వాటా అయినా యివ్వకూడదూ? కొంతవరకయినా బాధను ఉపశమింప జేసుకుంటాను.

'రాధ నిర్లిప్తంగా నవ్వింది'

అంత బాధలోనూ నవ్విన రాధ ఆ బుగలపై సొట్టలు పడ్డాయి. ఆ సొట్టలకోసం పట్టాలు తప్పిన రైలునయినా ఇట్టే లేవనెత్తగలడు కృష్ణ.

'కృష్ణా! కన్నీళ్ళయితే నేను బిందెడయినా ఇవ్వగలను కాని-అవి మళ్ళా నీ కన్నీళ్ళై వస్తాయంటే నేనే మాత్రం ఒప్పుకోను. బిందెడు కన్నీళ్ళను ఒక పన్నీటి చుక్కగా మార్చే శక్తి నీతోఉంటే నీకు ఎన్ని బిందెల నీళ్ళయినా యివ్వడానికి నేను సిద్ధమే!

'నన్నింకా నువ్వు అనుమానిస్తున్నావా రాధా? నాలో శక్తి ఉండికూడా నీ కన్నీటిని చూడడం నాకు తమాషా అనుకున్నావా? అమ్మా నాన్నలు ససేమిరా ఒప్పుకోనన్నారు. హిందూ సాంప్రదాయాన్ని కాదని ఆ కులంలేనిదానితో పోతావట్రా అని ఎన్నో అన్నారు. నేను సహించలేక పోయాను. కన్న కొడుకు భవిష్యత్తు కంటే ఆ కులమే వారికి మిన్నగా ఉన్నపుడు నేను మాత్రం అక్కడెలా ఉంటాను చెప్పు? అందుకే శాశ్వతంగా మీకు దూరంగా ఉండదలిచానని ఇల్లువిడిచి వచ్చేసాను. నేను చేసింది తప్పంటావా?

'ముమ్మాటికీ తప్పు నీదే కృష్ణా! నవమాసాలు మోసి కని పెంచి నీపై మమకారాలు పెంచుకొని, ఆత్మీయత

పెంచేసుకున్న తల్లి హృదయం నీకు తెలియదు కృష్ణా. తన కొడుకు అందరికంటే మిన్నగా, అందరిలోనూ గొప్పగా చెప్పుకోవాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. తన కొడుకు పేరూ కులంలేని ఏ అమ్మాయినో పెళ్ళి చేసుకుంటానంటే ఏ తల్లీ సంహించలేదు. తనకి యిష్టమే అయినా చుట్టూఉన్న ప్రజలకోసమయినా తిరస్కరించక తప్పదు కృష్ణా! నేను ఏ దురదృష్ట ముహూర్తంలో పుట్టానో తల్లిని పోగొట్టుకొని తరువాత తండ్రినీ పోగొట్టుకొని ఈనాడు తల్లీ కొడుకులకు అడ్డుగోడగా నిలిచాను. ఇప్పటికయినా నా జీవిత నౌక ఓ దరి చేరబోతుందని ఆశపడ్డాను. నా జీవిత నౌకకు సామర్థ్యంగల సరంగు దొరికాడని ఆనందపడ్డాను. దిక్కూ తెన్నూ లేని ఎడారిలో గొంతు ఎండిపోతున్న సమయంలో ఒయాసిస్సులా కనిపించావని సంబరపడిపోయాను. తీరాచూస్తే ఆ ఒయాసిస్సుకూడా మృగతృష్ణఅయి కూచుంది. నన్ను కనిపట్టుకు పీడిస్తుంటే ఆ రాతను మార్చేశక్తి ఎవరికుంది చెప్పు ?'

ఆ వేదనతో, ఉద్వేగంతో చెప్పి ఊపిరిపీల్చుకోవాడానికన్నట్లు ఆగింది రాధ. రాధా! నువ్వేదో ఈ వేళ క్రొత్తగా మాట్లాడుతున్నావ్. ప్రేమ విలువ తెలియని ఆ కసాయి గుండెల మధ్య బతికేకన్నా ఈ జీవితాన్ని త్యజించడం మిన్న. బ్రతుకికి ఒక ఆశయమంటూ ఉండాలి. ఆశయాలు, ఆలోచనలులేని మనుష్యుల మధ్య వుండడం జీవితంమీద విరక్తిని కలిగించక రక్తిని కలిగిస్తుందా చెప్పు. అందుకే మనిద్దరం ఈ సమాజానికి దూరంగా పోదాం. ఏ ఆకో అలలో తిని మన శరీరాల్ని పోషించుకోలేము ఏమంటావ్ ?'

SELECT BEST AND USE ALWAYS

R. K. S. KNITTINGS TIRUPUR

R. K S. BANIANS.

MFGRS :

R. K. S. KNITTINGS

9/12, N. H. S. ROAD, TIRUPUR-638601

రాధ సమాధానం కోసం ఆగాడు కృష్ణ.

'కృష్ణా! కల్మషంలేని నీ ప్రేమకు జోహార్లు, గాని కేవలం కంఠంతో మనం కొన్ని నిర్ణయాలు తొందరపడి తీసుకుంటే జీవితాలు జీవచ్ఛవాలుగా తయారవుతాయి. నేనంటున్నానని అనుకోక మీ తలిదండ్రులు నిర్ణయించిన పెళ్ళి చేసుకొని-నన్ను శాశ్వతంగా మరచిపోయి జీవితానందాన్ని చివరికంటూ రుచిచూడడానికి ప్రయత్నించు.'

రాధ అన్నమాటలు కృష్ణ హృదయానికి చురకల్లా అంటినట్లున్నాయి. ఇసురుగా ఒంగొని మల్లెలపై కూర్చున్న రాధ రెండు జబ్బలుపట్టి లేవనెత్తి కళ్ళల్లోనికి చూస్తూ,

'రాధా! అంటూ బాధగా మూలిగి' నన్ను బాధపెట్టాలని నీకుంటే మరోలా మరోలా బాధించు పడతాను. కాని ఈ విధంగా మాత్రం నువ్వంటే సహించలేను. కుసుమ పినుండి వేరయి నవోదయం వైపు నవోత్తేజం వెదజల్లుకుపెట్టే సమయంలో వివేకహీనురాలిలా మళ్ళీ నన్ను ఆ నరకకూపంలోనికి వెళ్ళిపొమ్మంటున్నావా? మళ్ళీ ఆ రాక్షసులమధ్య మెలగుతూ ఆ హృదయంలేని కిరాతక చర్యలు గమనించమంటావా? అసంభవం రాధా అసంభవం. నీకు కులంలేక పోవచ్చు, సంస్కారం ఉంది. నీకు ధనంలేక పోవచ్చు గుణంవుంది. అన్నిటినీమించిన ప్రేమ హృదయం ఉంది. అంతకంటే నాకు కావాల్సింది ఏముంది. పాల వెన్నలాంటి చంద్రునికి సైతం మచ్చలేదా ? ఆ మచ్చ ఉందని మనం ప్రేమమయుడైన ఆ చంద్రుడిని దూరం చేసుకుంటామా ? చెప్పు రాధా!' అంటూ రాధ బుజాలను దులుపుతూ అడిగాడు కృష్ణ.

కృష్ణ అడిగిన దానికి సమాధానంగా నేలచూపులు చూస్తూ కాలి బొటనవ్రేలితో భూమిని రాస్తూ, కళ్ళంట నీరుకారుస్తూ కుమిలికుమిలి ఏడుస్తూ మునిపంట క్రింది పెదవిని కరచుకొని దు:ఖాన్ని దిగమ్రింగుకోవడానికి ప్రయత్నిస్తోంది రాధ. అదే ప్రశ్న మరోసారి అడగడంతో పెదవి విప్పక తప్పిందికాదు.

'కృష్ణా! నా అందాల కృష్ణా!! నీభావ హృదయాల

ఎంత మంది అర్థం చేసుకోగలరు?' అంటూ అతని కాళ్ళ పైకి జారిపోయింది.

* * *

"రాధాకృష్ణ లేచిపోయారు" ఊళ్లో వాళ్ళ గుసగుసలు ఈ విషయం విన్న కృష్ణ తండ్రి గోపాలం ఉగ్రుడయ్యాడు. కాలు గాలిన పిల్లిలా తిరిగిన ప్రదేశమే కృష్ణ కోసం మళ్ళీ మళ్ళీ తిరిగాడు. అన్నంత పనీ చేస్తాడని ఊహించలేకపోయాడు. ఆవలు పట్టుకుంటే మాత్రం లాభమేమిటి చేతులు కాలిం తర్వాత. కృష్ణ తల్లి మంచం పట్టింది. మూల్గుతూ మూల్గుతూ "కృష్ణా కృష్ణా" అంటూ కలవరిస్తూ ప్రాణాలు విడిచింది.

పుత్ర వియోగం కలిగిన మూన్నాళ్ళకే భార్య వియోగం బాధ భరించలేక వేళ చూపులతో అర్థంలేని పనులు చేసి "పిచ్చివాడయిపోయాడు" మతిపోయింది అని అనిపించుకున్నాడు గోపాలం ఊళ్ళో వాళ్ళ చేత.

గుంటనక్కల్లా కాచుకున్న బంధువులు రాబందుల్లా గోపాలం ఆస్తిని పీక్కుతిన్నారు.

చిరిగిన బట్టలతో అట్టలు కట్టిన తలతో, మలినమయిన శరీరంతో తిరుగుతున్న గోపాలాన్ని చూసిన ఆపూరి పిల్లలు భయపడి ఇళ్ళల్లోనికి దూరి తలుపేసుకుంటున్నారు. ఆపూరికి ఎవరైనా కొత్తవారు వస్తే వారితో "బాబూ మావాడిని వాడి కిష్టమయిన పెళ్లే చేసుకోమని చెప్పండి. ఆః.........మరచిపోకండి" అంటూ ఏదో గొణుక్కుంటూ పోయేవాడు.

ఈ చోద్యాన్ని గుడ్లప్పగించి చూచేవారు ఆ క్రొత్త వాళ్ళు.

* * *

క్షణాలూ, నిమిషాలూ, గంటలూ, రోజులూ గడుస్తున్నాయి.

రాధను తీసుకొని పట్టణం చేరాడు కృష్ణ.

మొదటిరోజు మిత్రుడి ఇంట్లో గడిపాడు. పనికోసం తిరిగాడు. బి. ఏ. లు ఎమ్. ఏ. లు పట్టా పట్టుకొని బంట్రోతు ఉద్యోగాలకోసం తిరుగుతున్న ఈ 1974 వ సంవత్సరంలో ఇంటర్ సర్టిఫికేట్ చూసి ఎవడిస్తాడు ఉద్యోగం. నాలిక గీసుకోడానికికూడా పనికిరాదు.

మూడోరోజు ఊరవతల చెట్టుకింద గాబోయే భార్య రాధను కూర్చోబెట్టి ఉప్పరాళ్లతోపాటు మట్టి తట్టలు మోయడానికి సిద్ధమయ్యాడు.


"కృష్ణా! వాళ్లతోపాటు నువ్వూ మట్టి మోస్తావా? ఒద్దు కృష్ణా......వద్దు" అంటూ కృష్ణ రెండు కాళ్ళూ పట్టుకొని బ్రతిమిలాడింది రాధ.

"రాధా! నన్నేం చెయ్యమంటావ్. ఎంతకాలమని వాడి యింట్లో ఉంటాం, వాడప్పుడే విసుక్కుంటున్నాడు. అందుకే నిన్ను అక్కడనుండి తీసుకవచ్చేశాను. మరో రెండురోజు లుంటే వాడే మెడపట్టి గెంటేలా వున్నాడు. తిండి లేకుండా బ్రతకడం కష్టం. తిండికోసమయినా మనం కష్టపడి నాలుగురాళ్ళు తెచ్చుకోక తప్పదు. కోటి విద్యలూ కూటికొరకే. అప్పుడే నీ మొహం చూడు కళాహీనంగా తయారయింది. నన్ను వెళ్ళనియ్" అంటూ కదలబోయాడు కృష్ణ.

"కృష్ణా! ఇప్పటికయినా మించిపోయిందిలేదు. నువ్వు మీవూరు వెళ్ళిపో. నే నెలాగయినా బ్రతగ్గలను. నువ్వు కష్టపడుతుంటే నేను చూసి సహించలేను," అంటూ కృష్ణను అతలా చుట్టుకుపోయింది.

రాధను వోదార్చి, సమాధాన పరచి ఆరోజు మంచి నీళ్ళతోనే కడుపులు నింపుకున్నారు.

బనియన్ల తయారింపులో...
కటావ్ ఒక ప్రత్యేకత.




అన్ని ఋతువులలో నూహా యినిచ్చును.
:వివరములకు:
కటావ్ నిట్టింగ్ మిల్స్
ధారాపురం రోడ్డు :: తిరుప్పూరు-638604

రోజులు భారంగా వేదనగా గడుస్తున్నాయి.

ఒకరోజు రాధకు విపరీతమయిన చలిజ్వరం ముంచుకొచ్చింది. డాక్టర్‌కు చూపుదాం అంటే జేబులో డబ్బులేవు. డబ్బులేనివారింటికి డాక్టరెందుకొస్తాడు. జ్వరములో మూడునెలలు విపరీతంగా పోరాడింది రాధ. కృష్ణ టాక్సీ డ్రైవరుగా కుదిరాడు. రోజుకు అయిదు రూపాయలు సంపాదిస్తున్నాడు. అలా రెండు పూటల తిండికి సరిపోతుందే తప్ప రాధ మందులకు ఏమాత్రం చాలటంలేదు.

రాధ అస్థిపంజరంలా తయారయింది. లోతుకుపోయిన బుగ్గలు, గుంటలుపడ్డ కళ్లు, చూడగానే చెప్పరానంత అసహ్యంగా తయారయింది రాధ. దానికితోడు చిరాకు విసుగుకూడా సంతరించుకున్నాయి. కృష్ణ ఇంట్లోకి నరకంలో అడుగు పెడుతున్నంత భయంగా అడుగు పెడుతున్నాడు.

స్వర్గం కావాల్సిన ఇల్లు నరకంలా తయారయింది. రాధను చూస్తుంటే చెప్పలేనంత అయిష్టత కలుగుతోంది కృష్ణకు. ఇలాగే రోజులు గడుస్తున్నాయి.

* * *

ఒకరోజు—

కృష్ణ టాక్సీ తన సొంత ఊరు వెళ్ళాల్సివచ్చింది. ఆ ఊరు జమీందారుగారు కట్టించుకున్నారు, వెళ్ళకతప్పింది కాదు. పరధ్యానంగా కారు డ్రైవ్ చేస్తూ, నలభైమైళ్ళ స్పీడుతో పోతున్నాడు. అనుకోకుండా గెడ్డాలు మీసాలగల ఓ ఆసామి కారు ముందుకు తూలిపడ్డాడు. సడన్ బ్రేకు వేసాడు కృష్ణ. కీచుమంటూ కారాగింది. జరగవలసిన ఘోరం అప్పటికే జరిగిపోయి, కృష్ణ కాళ్లు వణుకుతున్నాయి. రక్తం మడుగులో పడున్న వ్యక్తి పిలాగారు, అప్పటికే చనిపోయాడు. తేరపార ముఖంలోకి చూశాడు తన తండ్రి గోపాలం. నెత్తి నోరూ బాదుకొని ఏడ్చాడు.

కృష్ణకు పది సంవత్సరాలు కఠిన కారాగారవాస శిక్ష పడింది. జైల్లో ఈసురోమని గడుపుతున్నాడు కృష్ణ.

'శ్రీ బాలసుబ్రహ్మణ్యం'


B M F

పంపులు-మోటార్లు

శ్రేష్ఠమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారు చేస్తున్నాము.

విశేషాంశాలు:

* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచి నీళ్ళు.
* ఎక్కువకాలం మన్నికకు నమ్మకమైనది.
* నిశ్శబ్దంగా నడుగు.
* శ్రేష్ఠమైన తయారీ.
* ఖర్చులో తక్కువ.



తయారు చేయువారు :—

బాలసుబ్రహ్మణ్య ఫౌండరీ

పటేల్ రోడ్ (Phone No. 24313) కొయంబత్తూరు 641009.

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు :—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (డక్కన్) నెం:- 8570/3 రాష్ట్రపతి రోడ్

సికింద్రాబాద్ (ఎ. పి)

# కొన్ని నిజాలు

* రచన : శ్రీ వి. భాస్కర్ *

పిల్లల్ని పోషించే శక్తి, ధైర్యం ఉన్నప్పుడే కనాలి; లేకుంటే అదినేరం, కని బిచ్చగాండ్రను దరిద్రులను చేసేకన్నా కనక పోవడమే మేలు.

కాముకుడు ప్రతి ఆడదాన్ని ప్రేమిస్తాడు; ప్రేమికుడు మాత్రం ఒకే ఆడదాన్ని ప్రేమిస్తాడు. ఇది సత్యం.

పిచ్చివాడు ప్రేమిస్తాడు; బిచ్చగాడు ప్రేమించబడతాడు. కాని ప్రేమించడు.

విష సర్పానికి ఎంత ప్రేమతో పాలుపోసి పెంచినా...ఒకనాడు కాకపోయినా ఒకనాడు కాటువేయక మానదు. అలాగే దుష్టునికి ఎంతటి మేలుచేసినా మన వినాశనమే కోరుతాడుగాని మంచిని కోరడు.

మామూలు జీవితం గడిపేవాడికి పెద్ద పెద్ద ఆలోచనలు. అది వాడి తెలివితక్కువ తనం. కాబోలు!

స్త్రీ ఎలాంటిదయినా సరే! శరీరాల కలయిక కంటే - చూపుల కలయిక కొంత కాలమయినా జ్ఞాపకముంటుంది పురుషునికి.

---

అక్కడ రాధ సంగతి?

నెమ్మదిగా కోలుకొని నెలరోజులదాకా ఎదురు చూసింది కృష్ణకోసం. ఈ ఏక్సిడెంట్ విషయం ఆమెకు తెలియదు. ఎదురుచూసి, ఎదురుచూసి ఆఖరుకి పొట్టకోసం_ పొట్టెడన్నంకోసం వేరే పనేమీ దొరకక__ఆపరిస్థితిలో వున్న ఆడది చేయాల్సిన చేసే పని చేసింది. డబ్బున్న ఆయన మోహించాడు, ఒప్పుకోనంది. ఇద్దరు రౌడీలను పెట్టి కొట్టించి, తన పొట్టక్రిందకులాక్కుని నలిచిల్లార్చుకున్నాడు, రాధ వేశ్యగా మారింది.

---

తను చేసిన పాపమే తనకు శాపమై నిలుస్తుంది. మరియు బాధిస్తుంది కూడా. దీనికి ఆ దేవుడిని ప్రార్థించికూడా లాభంలేదు.

సహాయం పొందాలంటే...అల్పులను పొగడాలి; అధికులను ప్రార్థించాలి.

డబ్బు బలాన్ని చేకూరుస్తుందేగాని, తత్వాన్ని మార్చలేదు.

ఆడది ఎంతదూరంగా ఉంటే, అంత అందానిస్తుంది.

ప్రేమించే వాళ్ళను గౌరవించు, అదేనీ మంచితనం.

నీకు భయపడే వాళ్ళను భయపెట్టకు, భయపడని వాళ్ళను భయపెట్టు, అదేనీ గొప్పతనం.

యాచించే వాళ్ళను చూసి, జాలిపడి ఏదో సహాయం చెయ్యి. కాని వారిని ఆదరించకు. కారణం? వాడు ఎలాంటివాడో తెలియదు కాబట్టి.

ద్వేషించే వాళ్ళను ద్వేషించకు. రానురాను ద్వేషించేవాళ్లే నిన్ను ప్రేమిస్తారు.

నీవు ఒకడిని చెడగొడుతున్నావు; నీ తృప్తి కోసం. వాడు చెడిపోతున్నాడు; వాడి తృప్తి కోసం. ఇందులో ఎవరి తప్పూ కాదు.

కామంతో నిండిపోయిన వాడి కళ్ళకు ప్రతి ఆడది అందంగానే కనిపిస్తుంది.

స్త్రీని కామించినంత మాత్రాన, సుఖపడుతుందనుకుంటాము. కాని ముఖ్యంగా ఆమె హృదయాన్ని కదిలించేలా ప్రేమించాలి. అపుడే స్త్రీకి తృప్తి.

బీదవాడులా ఈ లోకంలో బ్రతక లేదు. మరి బిచ్చగాడుగా మారినప్పుడైనా సుఖంగా బ్రతుకుతాడేమో!

జీవితంలో ఊహించింది జరగనప్పుడేతృప్తి. జరగ లేదు కాబట్టి ఊహిస్తూ తృప్తిపడతాడు.